తూర్పుగోదావరి జిల్లా మహాసభ తేది. 23-10-2011, అంబాజీపేట (అమలాపురం)లో కా॥ యల్. సుబ్బారావు TTA అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిధులుగా కా॥ మల్లిశెట్టి జనార్ధనరావు, సర్కిల్ యూనియన్ పాట్రన్, కా॥కె. అంజయ్య సర్కిల్ కార్యదర్శి, కా॥జి. కృష్ణారెడ్డి, సర్కిల్ సహాయ కార్యదర్శి, కా॥ టి. శ్రీనివాస్, ట్రెజరర్ మరియు ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు కా॥కె. సత్తిబాబు హాజరైనారు. జిల్లా కార్యదర్శి, కా॥కె. సురేంద్రనాథ్ ప్రవేశపెట్టిన వార్షిక నివేదికను సభ ఆమోదించింది. సర్కిల్ కార్యదర్శి కె. అంజయ్య, వి. ఆర్. ఎస్.ను గురించి వివరిస్తూ, ఉద్యోగులకున్న ఉద్యోగభద్రతను నాశనం చేసే, యాజమాన్య కుట్రలోని భాగమే VRS అని, ఉద్యోగులు VRS తీసుకోనే ముందు బాగా ఆలోచించుకోవాలని, ఇది ఉద్యోగులను ప్రలోభపెట్టే చర్య అని, VRS అంతగా లాభదాయకంగా ఉండదనియు దీన్ని అమలు పర్చిన బ్యాంకులు, కోల్ ఇండియా మొ॥లగు సంస్థలలో VRS తీసుకున్న ఉద్యోగుల ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగాలేదని తెలుస్తుందని వివరించారు. కా॥కె. సురేంద్రనాథ్, TM అధ్యక్షులుగా కా॥ జె. సత్యనారాయణ, TM కార్యదర్శిగా, కా॥జి. ఎస్. ఆర్. శర్మ, కోశాధికారిగా సభ ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. బ్రాంచి చిన్నదైనా అంబాజీపేట సభ్యులు, చాలా చక్కని సదుపాయాలతో భోజన వసతులు కల్పించారు. సర్కిల్ యూనియన్ వార్కి అభినందనలు తెలియచేసింది.